ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మే 24, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దెయ్యాలు

- లీకైన లేఖ నాదే.. రెండు వారాల క్రితమే రాశా
- నా లేఖే లీకైతే పార్టీలోని సామాన్యుల పరిస్థితేంటి?
- అందరూ అనుకుంటున్నదే లేఖలో ప్రస్తావించా
- లేఖ లీక్ వెనుక కుట్ర ఉంది
- కేసీఆర్ నాయకత్వంలోనే ముందుకు వెళ్తాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టీకరణ

శంషాబాద్: 'కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. వారివల్ల పార్టీకి నష్టం జరుగుతోంది. నేను రెండు వారాల క్రితం మా పార్టీ నాయకుడికి లేఖ రాసిన మాట వాస్తవం. ఆ లేఖ బయటకు లీక్ కావడం బాధాకరం. కేసీఆర్ కుమార్తె రాసిన లేఖనే లీకైతే ఇక పార్టీలోని సామాన్యుల పరిస్థితేంటి? దీనిపై చర్చ జరగాలి'అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఆ పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె కేసీఆర్‌కు రాసిన లేఖ రెండురోజుల క్రితం బహిర్గతం కావడం రాష్ట్రంలో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ లేఖపై బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు



మిగతా 2లో



## మూడేళ్లలో రాజధాని కొలిక్కి!

### అక్కడ బెంగళూరు, హైదరాబాద్ కంటే అధునాతన ఎయిర్‌పోర్టు

- వైసీపీ హయాంలో పోలవరం ధ్వంసం
- 2027 మార్చిలోపు దానిని పూర్తిచేస్తాం
- జగన్ జమానాలో రాష్ట్రంలో విధ్వంసం
- మరమ్మతులు చేయలేనంతగా నష్టం
- లక్షా 20 వేల కోట్ల బిల్లులు బకాయి
- రూ.9.94 లక్షల కోట్ల అప్పులు
- అందుకే ప్రజలు శిక్షించారు: ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ నోటిఫై చేసేందుకు రాష్ట్ర విభజన చట్టాన్ని సవరించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కోరినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం కొలిక్కి వస్తుందన్నారు. రాజధాని అభివృద్ధి నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నామని.. 2027 మార్చిలోపే పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. నాణ్యత, వేగం విషయంలో ఎలాంటి రాజీ పడబోమన్నారు. శుక్రవారం రాత్రి ఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విభజన చట్టంలో పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగుతుందని పేర్కొన్నారని, ఇప్పుడా గడువు పూర్తయి అమరావతి రాజధానిగా ఏర్పడినందున..


- మిగతా 2వ పేజీలో

## ఎన్నికలప్పుడే రాజకీయం.. తర్వాత అభివృద్ధే లక్ష్యం

- జహీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- ఎవరేమనుకున్నా కేంద్రం సహకారం తీసుకుంటాం
- ప్రజలు అండగా నిలిస్తే తెలంగాణను నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- హైదరాబాద్‌ను టోక్యో, న్యూయార్క్‌లతో పోటీ పడేలా చేస్తాం

సంగారెడ్డి: 'ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు..ఎన్నికలయ్యాక అభివృద్ధి చేయడమే లక్ష్యం.. కేంద్రం సహకారాన్ని తీసుకుంటాం.. ఎవరు ఏమనుకున్నా సరే.. మోదీని ఒక్కసారి కాదు 50 సార్లు అయినా కలుస్తాం..రాష్ట్రానికి రావాల్సిన నిధులు తెచ్చుకుంటాం..కావాల్సిన అనుమతులు తీసుకుంటాం.. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించుకున్నప్పుడే, కలిసి మెలసి పనిచేసినప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుంది.

2లో





## తల్లి మరణించిన మరుసటి రోజే విధుల్లోకి..

చివరి పనిదినం నాడు 11 తీర్పులు

### సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓక్‌కు ఘన వీడ్కోలు

దిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్.ఓక్‌కు అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికింది.

2లో




## తప్పు చేయకుంటే భయమెందుకు?

### ఘోష్ కమిషన్ ఇచ్చిన నోటీసులకే వణికిపోవడమెందుకు?

బీఆర్ఎస్ నేతలు వికృత చేష్టలకు పాల్పడుతున్నారు

'మేడిగడ్డలో బాంబులు' విషయం కేటీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందు చెప్పాలి: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు వికృత, వికార చేష్టలకు పాల్పడుతున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. తప్పు చేయకుంటే భయమెందుకని, కాళేశ్వరంపై విచారణ

- మిగతా 2వ పేజీలో

## ఇది రాజ్య హింస కాదా? పౌరులకు రక్షణ ఎక్కడ?

- మండిపడిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- వైఎస్సార్‌సీపీ శ్రేణులే లక్ష్యంగా తప్పుడు కేసులు
- కార్యకర్త హరికృష్ణపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా?
- దాచేపల్లి పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారు



అమరావతి: రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుతో రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా తప్పుడు కేసులతో బరితెగించి వేధిస్తున్నారని నిప్పులు చెరిగారు. సీఎం చంద్రబాబు శిశుపాలుని మాదిరి పాపాలు చేస్తున్నారని, వీటిని ప్రజులు ఎంత మాత్రం క్షమించరని


- మిగతా 2వ పేజీలో

## ఆర్‌బీఐ డివిడెండ్ రూ.2,68,590 కోట్లు

ప్రభుత్వానికి భారీగా ఉపయుక్తం

### టారిఫ్ సవాళ్లు ఎదుర్కొనేందుకు.. రక్షణ వ్యయాలకూ ఊతం

ముంబయి: కేంద్ర ప్రభుత్వానికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను డివిడెండు రూపంలో రూ.2,68,590.07 కోట్లు చెల్లించబోతున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




## గందరగోళంలో హార్వర్డ్ విదేశీ విద్యార్థుల భవిత

- మరో విద్యాసంస్థకు బదిలీ కాకపోతే చట్టబద్ధతకు ముప్పు
- 800 మంది భారతీయులు సహా వేల మంది విద్యార్థులపై ప్రభావం
- ఆరు షరతులకు వర్సిటీ అంగీకరిస్తేనే

న్యూయార్క్: అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలను ట్రంప్ యంత్రాంగం నిషేధించడంతో ప్రస్తుతం అక్కడ చదువుతున్న దాదాపు 800 మంది భారతీయులు సహా వేల మంది విదేశీ విద్యార్థులకు ఇబ్బందులు ఎదురుకానున్నాయి.

## హెడ్ టు హెడ్‌లో విజేతలు వీరే

సత్తా చాటిన మిస్ వేల్స్, మిస్ టర్కీ, మిస్ ట్రినిడాడ్, మిస్ జాంబియా

- నాలుగు ఖండాల నుంచి నలుగురు సుందరీమణుల ఎంపిక
- పోటాపోటీగా ముగిసిన చాలెంజ్



హైదరాబాద్: మిస్ వరల్డ్ పోటీల్లో కీలకమైన హెడ్%-%టు-హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని

# కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దెయ్యాలు

(మొదటి పేజీ తరువాయి)



మౌనంగా ఉన్నా.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రకరకాల వ్యాఖ్యానాలు చేశారు. లేఖ లీకవక ముందు కవిత తన కుమారుడి గ్రాడ్యుయేషన్ ఉత్సవం కోసం అమెరికా వెళ్లారు. శుక్రవారం రాత్రి తిరిగి వచ్చిన ఆమె.. శంషాబా ద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. పార్టీలో కింది నుంచి పైస్థాయి నాయకుల వరకు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలనే తాను రాసిన లేఖలో ప్రస్తావించినట్లు స్పష్టం చేశారు. పార్టీలో కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయని ఈ మధ్య తాను చెప్పిన విషయం లేఖ బహిర్గతం ద్వారా మరోసారి స్పష్టమైందని కవిత అన్నారు. గతంలో కూడా లేఖ ద్వారా తన అభిప్రాయాలను కేసీఆర్‌కు చెప్పినట్లు వెల్లడించారు. 'నేను నా కుమారుడి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి వెళ్లిన తరువాతే నా లేఖ లీకైనట్లు హంగామా జరిగింది. పార్టీలో ఏం జరుగుతుందో ఇప్పుడు అందరం ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్నవారు అనుకుంటున్న విషయాలు, దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటున్న విషయాలే లేఖలో చెప్పాను. ఇందులో నాకు వ్యక్తిగత ఎజెండా ఏమీలేదు. వ్యక్తిగతంగా నాకు ఎవరిపై ద్వేషం లేదు, ఎవరిపై ప్రేమ లేదు. మా పార్టీ అధినేతకు రాసిన లేఖ బహిర్గతమైందంటే, దాని వెనుక ఎవరున్నారో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. కేసీఆర్ దేవుడు.. కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి. వారి వల్లే నష్టం జరుగుతోంది. లేఖ బహిర్గతం కావడంతో కాంగ్రెస్, బీజేపీలు కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు సంబరపడుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఆగమైనట్లు ఆ పార్టీల నాయకులు మాట్లాడుతున్నారు. మా నాయకుడు కేసీఆరే.. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ బాగుపడుతుంది. పార్టీ కూడా ముందుకెళ్తుంది. పార్టీలో చిన్నచిన్న లోపాలపై చర్చించుకొని సవరించుకొని కోవర్టులను పక్కకు జరుపుకొని ముందుకెళ్తే పార్టీ పది కాలాల పాటు చల్లగా ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీలు విఫలమయ్యాయి.

# తప్పు చేయకుంటే భయమెందుకు?

(మొదటి పేజీ తరువాయి)

జరుపుతున్న పీసీ ఘోష్ కమిషన్ నోటీసులకు వణికి పోవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. జ్యుడీషియల్ కమిషన్‌ను తప్పు పట్టడం సరికాదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు తరలించిందని, రీడిజైన్ చేసి మూడేళ్లలోనే ప్రాజెక్టు కూలిపోయేందుకు కారణమయ్యిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనంగా వెచ్చించిన డబ్బులతో పాలమూరు%-% రంగారెడ్డి, బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవని అన్నారు. శుక్రవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జేబులు నింపుకోవడానికే కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు నీళ్లు ఇవ్వడానికి కాదు జేబులు నింపుకోవడానికేనని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. రూ.38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును రూ.84 వేల కోట్లకు అంచనాలు పెంచి , ఆ తర్వాత రూ.లక్షా ఇరవై వేల కోట్లకు తీసుకెళ్లారని ధ్వజమెత్తారు. ఇంతా చేస్తే ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చిన కొత్త ఆయకట్టు నామమాత్రమేనని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల అవినీతి, అసమర్థత, కమీషన్ల కక్కుర్తి కారణంగానే ప్రాజెక్టు కూలిపోయిందని ఆరోపించారు. లోపభూయిష్టంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు ఇప్పుడు ఎందుకూ పనికి రావని ఎన్‌డీఎస్ఏ, కాగ్, విజిలెన్స్ చెప్పడంతోనే జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కమిషన్ వేసినట్లు తెలిపారు. ఈ కమిషన్ ముందు హాజరు కావాలని అప్పటి సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు నోటీసులు పంపితేనే బెంబేలెత్తి పోయి, ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మేడిగడ్డపై బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, అక్కడ బాంబులు ఉన్నాయో లేదో అప్పుడే ఎందుకు తేల్చలేదని మంత్రి ప్రశ్నించారు. మేడిగడ్డలో బాంబులు అని తప్పుడు వ్యాఖ్యలకు, ఎన్‌డీఎస్ఏపై విమర్శలు చేసినందుకు చట్టప్రకారం చర్యలు ఉంటాయని అన్నారు. 2019లో ప్రాజెక్టును ప్రారంభించిన మరుసటి వారం నుంచే లోపాలు బయటపడుతున్నా, కప్పిపుచ్చి ప్రజలకు అబద్ధాలు చెప్పారని, ఆ బరాజ్ నిండా నీళ్లు నింపడంతో పరిస్థితి మరీ అధ్వాన్నమైందని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ చెప్పినట్టు ఈ ప్రాజెక్టులో నీళ్లు నింపితే భద్రాచలం, 43 గ్రామాలు, సమ్మక్క%-%సారక్కల ప్రదేశం కొట్టుకుపోతాయని, దానికి ఎవరు బాధ్యులని ఉత్తమ్ ప్రశ్నించారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టును అధ్యయనం చేసి నివేదిక ఇచ్చే బాధ్యతను ఒక సంస్థకు అప్పగించామని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ పాల్గొన్నారు.

# తల్లి మరణించిన మరుసటి రోజే విధుల్లోకి..

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సెలవు దినమైన శనివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఒకరోజు ముందే వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. సహచర న్యాయమూర్తులు, న్యాయవాదులు ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. జస్టిస్ ఓక్ మాట్లాడుతూ "మన రాజ్యాంగ నిర్మాతల స్వప్నమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సుప్రీంకోర్టు పరిరక్షించగలదు. నేను వాటి పరిరక్షణ కోసం నిజాయితీగా కృషి చేశాను" అన్నారు. తన తల్లి మరణించిన మరుసటి రోజే ఆయన కోర్టుకు హాజరై మిగిలివున్న పనులను పూర్తి చేయడంతోపాటు వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. ఆఖరి పనిదినం నాడు 11 తీర్పులు వెలువరించి పనిపట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ ఈ సందర్భంగా ఏర్పాటైన వీడ్కోలు ధర్మాసనానికి నేతృత్వం వహించారు. జస్టిస్ ఓక్‌తోపాటు జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ ఇందులో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "జస్టిస్ ఓక్ నా చిరకాల మిత్రుడు. ఆయన న్యాయం పట్ల అచంచల విశ్వాసం కలిగిన వ్యక్తి" అని జస్టిస్ గవాయ్ అన్నారు. జస్టిస్ ఓక్‌తో పాటు తానూ పదవీ విరమణ తర్వాత మరే ప్రభుత్వ పదవినీ చేపట్టకూడదని నిశ్చయించుకున్నట్టు ఆయన వెల్లడించారు. సుప్రీంకోర్టులో మూడో అత్యధిక సీనియారిటీ కలిగిన న్యాయమూర్తి జస్టిస్ ఓక్ దాదాపు రెండు దశాబ్దాలపాటు న్యాయ వ్యవస్థకు సేవలందించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందడానికి పూర్వం ఆయన ముంబయి హైకోర్టు జడ్జిగా, కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2021 ఆగస్టు 31న ఆయన దేశ అత్యున్నత న్యాయస్థానానికి జడ్జీగా నియమితులయ్యారు. జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓక్ 1960 మే 25న జన్మించారు.

# మూడేళ్లలో రాజధాని కొలిక్కి!

(మొదటి పేజీ తరువాయి)

ఆ విషయాన్ని పేర్కొంటూ చట్టాన్ని సవరించి నోటిఫై చేయాల్సి ఉంటుందని అమిత్ షాకు వివరించానని తెలిపారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే చట్టాన్ని సవరించే అవకాశాలున్నాయని చెప్పారు. హోం మంత్రితో కలిసి శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించానన్నారు. జగన్ మద్యం కుంభకోణంపై కూడా యథాప్రకారం చర్చించానని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. మద్యం స్కాంలో అమాయకులను అరెస్టు చేశారని జగన్ అంటున్నారని ప్రస్తావించగా.. దర్యాప్తు సాగుతోందని, నేరస్థుల నిర్ధారణ జరుగుతోందని చెప్పారు. కొత్తగా ఆమోదించిన క్రిమినల్ లా చట్టాల గురించీ అమిత్ షాతో చర్చించానన్నారు. రాజధానికి అంత భూమి ఎందుకని జగన్ అడిగిన ప్రశ్నకు చంద్రబాబు స్పందించారు. ఆయనకొచ్చిన నష్టమేమిటని నిలదీశారు. 'హైదరాబాద్ వంటి నగరాల అభివృద్ధి ఎలా జరిగిందో తెలుసుకోవాలి. తెలిసీ తెలియనితనంతో, మూర?త్వంతో ఆయన వ్యాఖ్య లు చేస్తున్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యం ఇచ్చేలా నచ్చజెబితే రాజధాని కోసం 29 వేల మంది 34 వేల ఎకరాలు ఇచ్చారు. వారిలో విశ్వాసం కల్పించాం. త్యాగం చేస్తే నష్టపోరని చెప్పాం. రాజధానికి ఏం డబ్బు ఖర్చు పెట్టాం? చరిత్రలో ఇలాంటి ప్రయోగం అమరావతిలోనే సాధ్యమైంది. నేను వ్యక్తులకు సమాధానం చెప్పదలుచుకోలేదు. తెలుగు జాతికి సమాధానం చెప్పదలుచుకున్నా. బెంగళూ రు, హైదరాబాద్ విమానాశ్రయాల కంటే అధునాతన విమానాశ్రయం అమరావతిలో ఏర్పడుతుంది. విశాఖను కూడా ఉత్తమ నగరంగా, ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు కార్యాచరణ పథకం చేపట్టాం' అని వివరించారు. జగన్ హయాంలో రాష్ట్రంలో తీవ్ర విధ్వంసం జరిగిందని, మరమ్మతులు చేయలేనంతగా న ష్టం చేశారని, అభివృద్ధి పూర్తిగా పట్టాలు తప్పిందని చంద్రబాబు చెప్పారు. ఆర్థికంగా వెసులుబాటు లేకుండా చేశారని.. రూ.లక్షా 20 వేల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టి పోయారని.. రూ.9.94 లక్షల కోట్ల అప్పులు చేశారని ధ్వజమెత్తారు. చరిత్రలో ఎన్నడూ లేని విధ్వంసాన్ని చేసినందుకు జగన్‌ను ప్రజలు శిక్షించారని.. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కనీవినీ విజయాన్ని తమకిచ్చారని తెలిపారు. ఆర్థిక వ్యవస్థను పట్టాలపైకి తెచ్చి పునర్నిర్మాణం చేయడం తప్ప వేరే మార్గం లేదన్నారు. 92 కేంద్ర ప్రాయోజిత పథకాలకు నిధులు మంజూరు చేస్తే.. వేరే కార్యక్రమాలకు మళ్లించారని, దీంతో వాటిని కేంద్రం బ్లాక్ లిస్ట్ చేసిందని.. తాము వచ్చాక వాటిలో 74 పథకాలను పునరుద్ధరించామని చెప్పారు. జల్ జీవన్ మిషన్‌ను అమలు చేయలేదన్నారు. ఒకవైపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తూ.. మరోవైపు అమరావతిలో రాజధానిని నిర్మిస్తూ.. ఇంకోవైపు విశాఖ అభివృద్ధినీ చేపట్టామని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీకి తెచ్చి గాడిలో పెట్టామని, రైల్వే జోన్‌ను ప్రారంభించామని వివరించారు. పోలవరం ఏపీ స్వప్నమని, తెలుగుజాతికి వరమని చంద్రబాబు అన్నారు. జగన్ దయాఫ్రం వాల్‌ను గోదావరిలో కలిపేశారని.. గతంలో 400 కోట్లతో నిర్మించిన ఈ వాల్‌ను ఇప్పుడు కొత్తగా రూ.980 కోట్లతో పునర్నిర్మిస్తున్నామని.

# గందరగోళంలో హార్వర్డ్ విదేశీ విద్యార్థుల భవిత

(మొదటి పేజీ తరువాయి)

కావాల్సిన గందరగోళ పరిస్థితి తలెత్తింది. లేనిపక్షంలో వారు చట్టబద్ధతను కోల్పోయే ముప్పు పొంచి ఉంది. అయితే విశ్వవిద్యాలయం ఆరు షరతులకు అంగీకరిస్తే విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని యథావిధిగా కొనసాగించవచ్చని ట్రంప్ యంత్రాంగం పేర్కొంది. ఈ ఆదేశాలను వర్సిటీ ఫెడరల్ కోర్టులో సవాలు చేసింది. "హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థుల ప్రవేశానికి ఇక వీలు లేనట్టే లెక్క. ప్రస్తుతం అక్కడ చదువుతున్న విదేశీ విద్యార్థులు వేరే వర్సిటీకి బదిలీ కావాలి. లేకుంటే వారిని అక్రమ ప్రవాసులుగా పరిగణించాల్సి ఉంటుంది" అని అమెరికా అంతర్గత భద్రతా విభాగం హెచ్చరించింది. విశ్వవిద్యాలయం అమెరికా వ్యతిరేక, తీవ్రవాద అనుకూల ప్రదర్శనలకు అనుమతినిచ్చి యూదు విద్యార్థులపై దాడులకు కారణమైందని, చైనా కమ్యూనిస్టు పార్టీకి అనుకూలంగా పనిచేసిందని ఆరోపించింది. విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిషేధిస్తూ ట్రంప్ యంత్రాంగం జారీ చేసిన ఆదేశాలను హార్వర్డ్ విశ్వవిద్యాలయం శుక్రవారం ఫెడరల్ కోర్టులో సవాలు చేసింది. ట్రంప్ యంత్రాంగం తీసుకున్న చర్యను హార్వర్డ్ చట్ట వ్యతిరేకమైనదిగా అభివర్ణించింది. ఈ ఆదేశాల నేపథ్యంలో తమ విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తున్నామని తెలియజేసింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం కేంబ్రిడ్జ్, మసాచుసెట్స్ నగరాల్లో ఉన్న క్యాంపస్‌లలో 6800 మంది విదేశీ విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తోంది. దాదాపు 100కు పైగా దేశాల నుంచి విద్యార్థులు ఇక్కడ ఏటా ప్రవేశం పొందుతున్నారు. ప్రస్తుతం హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన మొత్తం 10,158 మంది విదేశీ విద్యార్థులు చదువుతున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఈ విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని విద్యాసంస్థల్లో కలిపి 788 మంది భారతీయ విద్యార్థులు నమోదయ్యారని హార్వర్డ్ అంతర్జాతీయ కార్యాలయ వెబ్‌సైట్ తెలియజేస్తోంది. ఇదిలా ఉండగా ట్రంప్ యంత్రాంగం నేరాభియోగాలు ఎదుర్కొంటున్న వేల మంది విదేశీ విద్యార్థుల చట్టబద్ధతను రద్దు చేస్తూ గతంలో తీసుకున్న నిర్ణయాన్ని ఓక్లాండ్‌కు చెందిన డిస్ట్రిక్ట్ జడ్జి జెఫ్రీ ఎస్ వైట్ పక్కనపెట్టారు. వారిని వ్యక్తిగతంగా విచారించకుండా అరెస్టులు చేయరాదంటూ ఆదేశించారు. ఇదే అంశంలో దాఖలైన మరో పిటిషన్ ఇంకా పెండింగులో ఉంది.

హార్వర్డ్ విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని కొనసాగించాలంటే 72 గంటల్లోగా ఆరు షరతులకు కట్టుబడాలని ఫెడరల్ ప్రభుత్వం స్పష్టం చేసింది. గత ఐదేళ్లలో వర్సిటీ క్యాంపస్‌లో విదేశీ విద్యార్థులు నిర్వహించిన నిరసన ప్రదర్శనల వీడియో ఫుటేజి ఇవ్వాలని, వారి క్రమశిక్షణ రికార్డులు సమర్పించాలని, విదేశీ విద్యార్థులు చట్టవిరుద్ధ కార్యకలాపాలకుగానీ, హింసకుగానీ పాల్పడినట్లు లేదా వారి వల్ల ఇతర విద్యార్థులకు హాని కలిగినట్లు నిర్ధారించే రికార్డులను కూడా సమర్పించాలని స్పష్టం చేసింది.

## ఇది రాజ్య హింస కాదా?
# పౌరులకు రక్షణ ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఎల్లయ్య కుమారుడు హరికృష్ణ పట్ల దాచేపల్లి పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే వారిపై హింసకు పాల్పడడం ఎంత వరకు సమంజసం? చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారాన్ని వీరికి ఎవరు ఇచ్చారు? హరికృష్ణపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? దాన్ని సమర్థించుకునేందుకు ఒక కట్టుకథ అల్లుతారా? స్వయంగా టీడీపీ నేత కార్లో హరికృష్ణను తరలించి, స్టేషన్లో తీవ్రంగా కొట్టి, సీఐ క్వార్టర్స్‌లో దాచి పెడతారా? హరికృష్ణ తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన చేయకపోతే అతడిని ఏం చేసేవారు ఎవరి ఆదేశాలతో, ఎవరి అండతో ఈ దుర్మార్గాలన్నీ చేస్తున్నారు? ఇది రాజ్య హింస కాదా ఇక పౌరులకు రక్షణ ఏముంటుందిఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాదంటారాచట్టాన్ని, న్యాయాన్ని బేఖాతరు చేయుడం కాదాచంద్రబాబూ.. రెడ్‌బుక్ రాజ్యాంగంలో మీరు శిశుపాలుడి మాదిరి పాపాలు చేస్తున్నారు.

# ఆర్‌బీఐ డివిడెండ్ రూ.2,68,590 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

(ఆర్‌బీఐ) శుక్రవారం ప్రకటించింది. అమెరికా టారిఫ్ పరిణామాల వల్ల కలిగే సవాళ్లను ఎదుర్కొనేందుకు, పాకిస్థాన్‌తో యుద్ధం వల్ల పెరిగిన రక్షణ వ్యయాల భారాన్ని తట్టుకునేందుకు ప్రభుత్వానికి ఈ నిధులు సహాయపడనున్నాయి. ఇప్పటిదాకా కేంద్రానికి ఆర్‌బీఐ చెల్లించిన డివిడెండ్‌లో ఇదే రికార్డు స్థాయి. 2023-24 సంవత్సరానికి చెల్లించిన రూ.2.1 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 27.4% అధికం. 2022-23లో పభుత్వానికి ఆర్‌బీఐ రూ.87,416 కోట్లు మాత్రమే చెల్లించింది.దఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, తమ 616వ సమావేశంలో తాజా డివిడెండ్ చెల్లింపుపై నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ, దేశీయ ఆర్థిక పరిస్థితులను బోర్డు సమీక్షించినట్లు ఆర్‌బీఐ వివరించింది. సవరించిన ఎకనమిక్ క్యాపిటల్ ఫ్రేమ్‌వర్క్ (ఈసీఎఫ్) ఆధారంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి బదిలీ చేయదగ్గ అదనపు నిధులను లెక్కవేసినట్లు, ఈనెల 15న జరిగిన సమావేశంలో అందుకు సెంట్రల్ బోర్డు అనుమతినిచ్చినట్లు తెలిపింది.

# ఎన్నికలప్పుడే రాజకీయం.. తర్వాత అభివృద్ధే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చెరువు మీద అలిగి కడుక్కోకుంటే ఎలా?..దిగిపోయిన ఆయన (కేసీఆర్) చెరువు మీద అలిగి ఫామ్ హౌస్‌లో పడుకుంటే ఏమైంది?.. ప్రజలు ఇంటికి పంపే పరిస్థితి వచ్చింది.. నేను అలాంటి తప్పులు చేయను.. ఎవరు ఏమనుకున్నా పర్వాలేదు..' అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో రూ.494 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులన ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జహీరా బాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

### ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం

'రాష్ట్ర ప్రజలు మాపై విశ్వాసంతో ఓట్లేసి గెలిపించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు అమలు చేస్తూ పారదర్శక పాలన అందించడం ద్వారా వారి విశ్వాసాన్ని కాపాడుకుంటాం. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమలు రావ డం ద్వారా ఆదాయం పెరుగుతుంది. ఈ ఆదాయాన్ని పేదలకు పంచాలనే లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. ప్రజలు మాకు అండగా నిలిస్తే తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చి దిద్దుతాం. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో పోటీ పడే విధంగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్, మెట్రో, ఫార్మాసిటీ అన్నిటినీ అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం ఇచ్చే వరకు నిద్రపోను..' అని రేవంత్ అన్నారు. అదానీ, అంబానీలతో పోటీ పడేలా ఆడబిడ్డలకు అవకాశాలు 'రాష్ట్రంలో మహిళలకు ఉచితబస్సు పథకం కోసం ఇప్పటికే రూ.5,500 కోట్లు ఖర్చు చేశాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చాం. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి విద్యుత్ శాఖతో ఒప్పందాల ద్వారా తెలంగాణ మహిళలు అదానీ, అంబానీలతో పోటీ పడే స్థాయిలో అవకాశాలు కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌లు ఇచ్చాం. ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకుని.. సోనియాగాంధీ నాయకత్వంలో ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నాం. రాబోయే రోజుల్లో రూ.21 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..' అని సీఎం చెప్పారు.

### యువత నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం..

'తెలంగాణ ఉద్యమంలో ముందున్న లక్షలాది మంది యువతకు గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు రాలేదు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఆయన కుటుంబంలో నలుగురికి మాత్రం ఉద్యోగాలు వచ్చాయి. నేను సీఎంగా బాధ్యతలు తీసుకున్నాక 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి యువతలో మాపై ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. ఈ 15 నెలల్లోనే రూ.3 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి తెచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తున్నాం. వీటన్నింటికీ ప్రజల ఆశీర్వాదం ఉండాలి. ప్రజలు ఆశ్వీర్వదిస్తేనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం సాధ్యమవుతుంది. ప్రజల ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో 25.55 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.20,617 కోట్ల రుణమాఫీ చేశాం. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. రైతుబరోసా ఆర్థిక సాయాన్ని రూ.12 వేలకు పెంచాం. భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం.

# హెడ్ టు హెడ్‌లో విజేతలు వీరే

(మొదటి పేజీ తరువాయి)

ట్రైడెంట్ హోటల్‌లో పోటాపోటీగా జరిగింది. యూరప్, ఆఫ్రికా, ఆసియా అండ్ ఓషియానియా, అమెరికా అండ్ కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది పోటీదారులు సామాజిక అంశాలపై తమ అభిప్రాయాలను, తాము చేస్తున్న కార్యక్రమాలను తమదైన శైలిలో జడ్జిలకు వివరించారు. జడ్జిలు తమకు వేసిన ప్రశ్నలకు వారు జవాబిచ్చారు. వాటి ఆధారంగా నాలుగు ఖండాల నుంచి నాలుగు దేశాలకు చెందిన సుందరీమణులను హెడ్%-%టు%-%హెడ్ విజేతలుగా ఎంపిక చేశారు.

### అమెరికా%-%కరేబియన్ నుంచి మిస్ ట్రినిడాడ్

హెడ్%-%టు%-%హెడ్ ఛాలెంజ్ ఫైనల్లో భాగంగా అమెరికా%-%కరేబియన్ ఖండంలోని బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ అండ్ టొబాగో నుంచి వచ్చిన పోటీదారులకు 'తెలంగాణలో మహిళా సాధికారత %-% భద్రత' పై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారనే ప్రశ్న వేశారు. ఈ గ్రూపులో ఉత్తమ జవాబు ఇచ్చిన మిస్ ట్రినిడాడ్ అండ్ టొబాగో తుది రౌండ్‌కు ఎంపికయ్యింది. ప్రగతి, సాధికారత ఒకటే. భారత్ ముఖ్యంగా హైదరాబాద్ ఈ దిశగా చేయదుతున్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేమనే ఉద్దేశంతో మహిళలను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న తెలంగాణ స్ఫూర్తిదాయకం..' అంటూ సమాధానం ఇచ్చింది. ఆఫ్రికా ఖండానికి సంబంధించి దక్షిణాఫ్రికా, నమీబియా, సోమాలియా, ఉగాండా, జాంబియా పోటీదారులకు..' సోషల్ మీడియా జీవితంలోని అనేక అంశాలను, ముఖ్యంగా యువతను ప్రభావితం చేస్తోంది. ఈ విషయంలో మీరు ఎలా ప్రామాణికంగా ఉంటారు'అనే ప్రశ్న వేశారు.

# మే 31 న టీజేఎఫ్ఆధ్వర్యంలో జరిగే రజతోత్సవాలు జయప్రదం చెయండి: టి యూ డబ్ల్యూజే కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్


వార్త మిర్రర్ మల్కాజ్ గిరి:

మే 31న టి జె ఎఫ్ నిర్వహించే రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం నేరెడ్ మెట్ చౌరస్తా లోని తేజ ఇన్ఫ్రా డెవలప్మెంట్ కార్యాలయంలో టీజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే రజితోత్సవ వేడుకల గోడపత్రిక ను జిల్లా బాధ్యులు అమర్, మల్కాజిగిరి సర్కిల్ గౌరవ అధ్యక్షులు బద్దుల మురళీకృష్ణ యాదవ్, అధ్యక్షుడు జార్జ్ విల్సన్ ప్రధాన కార్యదర్శి గిరి గౌడ్ లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31 న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.2001 మే 31న ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని ముత్తయ్య గౌడ్ తెలిపారు. వివిధ ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను, విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చి తెలంగాణ ఉద్యమంలో టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించింది అన్నారు. మాక్ అసెంబ్లీ, ఛలో ఢిల్లీ, సాగర హారం, అసెంబ్లీ ముట్టడి వంటి కార్యక్రమాలను చేసిన ఘనత జర్నలిస్ట్ ఫోరందని అన్నారు. ఉద్యమం చల్లబడ్డప్పుడల్లా టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించి ఉద్యమాన్ని ముందుకు నడిపింది అల్లం నారాయణ అని గుర్తు చేశారు. ఇలాంటి ఎన్నో విషయాలను సమాజానికి మరోసారి



తెలియజెప్పడానికి హైదరాబాద్ నెక్ల్ స్ రోడ్డు లోని జలవిహార్ లో ఈ నెల 31న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ చేసిన ఉద్యమం మిగతా ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి టియుడబ్ల్యూజే నాయకులు అక్కల రాజేందర్ గౌడ్, దూశెట్టి పాండు గౌడ్, వెంకట రమణ నాయుడు మనోజ్ గౌడ్, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు వివాహాలకు హాజరైన- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం పరిధిలోని రాయగిరి లోని జి.పి.ఆర్ గార్డెన్ లో జరిగిన కునూరు వాస్తవ్యులు అంకర్ల మురళి కృష్ణ ముదిరాజ్ గారి కుమారుడు భరత్ కుమార్ ముదిరాజ్ - మౌనిక ల వివాహ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, అనంతరం విరవెల్లి స్టేజ్ దగ్గరలోని సన్ రైస్ ఏ.టీ.ఆర్ గార్డెన్ లో జరిగిన దాతర్ పల్లి మాజీ సర్పంచ్ ఎంపీటీసీ కల్నే ఐలయ్య గారి కూతురు లక్ష్మి కార్తీక- శివ కుమార్ ల వివాహ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వీరితో కలిసి పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్లకు అడవిని కట్ట పెట్టేందుకే ఆపరేషన్ కగార్ లినరమేధం వెంటనే ఆపాలి

## - ఎన్ కౌంటర్ పై సుప్రీం జడ్జితో విచారణ జరిపించాలి

## - మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, మే 23:- (వార్త మిర్రర్) ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్ నరమేధంను ప్రభుత్వం వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం నరమేధం సాగిస్తుందని ఆయన వ్యక్తం చేశారు. ఎంతోమంది మావోయిస్టులు చనిపోయారని చెప్పారు. ఆపరేషన్ కగార్ పేరిట సృష్టించే నరమేధాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపి అక్కడ ఉన్న మిలిటరీ, పోలీసు బలగాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసుల ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న వారిని ప్రభుత్వం దుర్మార్గంగా చంపడం హేయమైన చర్య అన్నారు. చర్చలకు వస్తామని సానుకూలంగా స్పందించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా కక్షపూరితంగా ఎన్కౌంటర్ చేయడం సరైనది కాదన్నారు. ఉగ్రవాదులతో ఒక వైపు చర్చిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. అడవిలో ఉన్నవారు ఆదివాసీ ప్రజల కోసం పోరాడుతున్నారే తప్ప వ్యక్తిగత హింస చేయడం లేదని చెప్పారు. వారిని దేశద్రోహులుగా ఉగ్రవాదులుగా చిత్రీకరించి కాల్చి చంపడం సరైనది కాదన్నారు. అడవిలో ఉన్న సహజ వనరులు ఖనిజ సంపద నిక్షేపాలు కాజేసి బడా కంపెనీలకు అప్పజెప్పడం కోసం



ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని విమర్శించారు. కాశ్మీర్ లో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదుల హత్య చేస్తే హత్య చేసిన ఉగ్రవాదులను కేంద్రం ఇప్పటివరకు పట్టుకోలేదని, ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనపరచుకోలేదని, ఏం సాధించారని యుద్ధం ఆపేశారని ప్రశ్నించారు. దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎన్కౌంటర్ విషయాలను ప్రజలకు, అఖిలపక్షానికి వివరించాలని, పార్లమెంట్లో చర్చించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం ఒన్, టూ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, వినోద్ నాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు కృష్ణయ్య పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి మెరిట్ స్కాలర్ షిప్ చెక్ పంపిణీ

## -సింగరేణి ఏరియా జీఎం దేవేందర్ -

మందమర్రి మే 23: వార్త మిర్రర్ ప్రతినిధి ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన సింగరేణి ఉద్యోగుల పిల్లలకు సింగరేణి యాజమాన్యం అందించే మెరిట్ స్కాలర్ షిప్ 10 వేల రూపాయల చెక్ ను ఏరియా వర్క్ షాప్ లో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న బొడ్డు కుమారస్వామి కి సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్ అందచేశారు. జీఎం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మెరిట్ స్కాలర్ షిప్ చెక్ ను అందచేశారు. కార్మికుని కూతురు బొడ్డు వైష్ణవి హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో ఎంబీబీఎస్ 4వ సంవత్సరం చదువు తుంది. ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుతున్న ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేందుకు సింగరేణి సంస్థ మెరిట్ స్కాలర్షిప్ ను అందజేస్తుందన్నారు. కార్మికులు తమ పిల్లలను ఉన్నత చదువుల దిశగా ప్రోత్సహించినందుకు తల్లి దండ్రులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు లు పాల్గొన్నారు.





# ప్రభావంతమైన బోధన- తరగతి గదిలో సాంకేతికతను సమగ్ర పరచాలి-పూర్వ ఎంఈఓ గుర్రం వెంకటేశ్వర్లు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం భాష్యం బ్లూమ్ స్కూల్లో ఉపాధ్యాయుల ఓరియంటేషన్ సమావేశంలో ఉపాధ్యాయులకు వారి వృత్తిపరమైన అభివృద్ధికి మరియు మూల్యాంకన పద్ధతులను విద్యార్థులకు బోధించాలని తరగతి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు, ప్రభావంతమైన బోధన పద్ధతులు, తరగతి గదిలో సాంకేతికతను సమగ్ర పరచడం లాంటి విషయాల గురించి అవగాహన కల్పించారు పూర్వ ఎంఈఓ మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో రిసార్ట్స్ పర్సన్స్, స్థానిక మహేశ్వరం ఎంఈఓ కాస్తా నాయక్, కందుకూరు ఎంఈఓ నరసింహ, 300 మంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# పేద విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలి

## - సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ, మే 23:- (వార్త మిర్రర్) పేద విద్యార్థులకు శిక్షణ ద్వారా నాణ్యమైన విద్యానందించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని పిఎంఎస్ఆర్ఐ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మిర్యాలగూడ మండల ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సబ్ కలెక్టర్ అమిత్ పరిశీలించారు. శిక్షణ జరుగుతున్న విధానంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్, రిసోర్స్ పర్సన్స్ ఉన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టుగా చరిత్రకెక్కిన కాలేశ్వరం- ముటుకులోజు దయాకరాచారి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



ప్రపంచంలోనే ఎత్తిపోతల ప్రాజెక్టుగా చరిత్రకెక్కిన కాలేశ్వరం నిర్మాణంపై అవినీతి పేరిట గులాబీ అధిపతి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలు సిగ్గుచేటని ముటుకులోజు దయాకరాచారి విమర్శించారు. ఆయన ఒక ప్రకటనలో మాట్లాడారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ధాన్యం దిగుబడిలో రాష్ట్రం ఆదర్శంగా నిలువగా, కెసిఆర్ ప్రత్యేక కృషి ఫలితంగా దేశానికి తెలంగాణ రైతు అన్నం పెట్టే స్థితికి చేరుకున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు నివారించివారిని ఆర్థికంగా బలోపేతం చేయగా, జీర్ణించుకోలేని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్ కుటుంబంపై కక్షగట్టి కుట్రపూరిత చర్యలు చేపడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేసారు



# ఓయూ లైబ్రరీ కాంట్రాక్ట్ ఉద్యోగి ఇస్లావత్ వెంకన్నకు ఘన సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 23.... ఓయూ లైబ్రరీ కాంట్రాక్ట్ ఉద్యోగి ఇస్లావత్ వెంకన్న (రాక్ ఆర్టిస్ట్ )కి ఓయూ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఇటీవల హర్యానా ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన చిత్రాలు రాళ్ల మీద వేస్తున్నందుకు ఇస్లావత్ వెంకన్నకు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసిన సందర్భంగా ఈరోజు ఓయూ లైబ్రరీలో డాక్టర్ అచల మునిగల లైబ్రేరియన్ ఆధ్వర్యంలో ఓయూ విద్యార్థులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తోటి ఉద్యోగస్తులు, ఓయూ విద్యార్థులు రాజేందర్ ,నరేందర్, సందీప్, ప్రదీప్, రమేష్, విజయ్ ,పాల్గొన్నారు.



# అగ్నిప్రమాదాలపై నిర్లక్ష్యం వహించొద్దు

## - ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కల్వకుర్తి మే 23 వార్త మిర్రర్ ప్రతినిధి:-అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తమకు ఫోన్ ద్వారా సమాచారం చేరవేస్తే వెంటనే నిమిషాల్లో మీ ముందు ఉంటామని అగ్నిమాపక శకట సిబ్బంది పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సద్గురు సాయి నాథ్ ఎలెక్ట్రానిక్ షాప్ వద్ద అగ్ని మాపక సిబ్బంది అగ్నిప్రమాదాలను ఎలా నివారించాలే అని షాప్ యజమానులకు,ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అగ్నిప్రమాదాల పై ఎలాంటి నిర్లక్ష్యం చూపించొద్దని అగ్నిమాపక శకట సిబ్బంది ప్రజలకు సూచించారు. పట్టణంలోని పలు షాపుల వద్ద అగ్ని ప్రమాదాల పై తీసుకునే చర్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.పట్టణంలోని తమ ఇండ్లలోగానీ, ఇతర ప్రాంతాల్లో సైతం ఎక్కడా అగ్ని ప్రమాదం సంభవించినా తమకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.అనంతరం అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయో వాటిని నివారించే పద్ధతులు ప్రజలకు షాపు యజమానులకు సూచించారు.



# వీర్లపాలెం గంగమ్మ తల్లి దేవాలయంలో ఈనెల 25,26న జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తి



మిర్యాలగూడ (దామరచర్ల), మే 23:- (వార్త మిర్రర్) దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న గంగమ్మ తల్లి దేవాలయం ఈనెల 25, 26న జరిగే జాతరకు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యింది . ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి ఆనవాయితీగా జరిగే జాతర ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ అల్లం గంగరాజు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాలను పూర్తి చేశారు. గ్రామ పొలిమేరలో ప్రవేశం వద్ద వెలిసియున్న గంగమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా భక్తుల పూజలు అందుకుంటుంది. అమ్మవారికి ప్రతి రెండేళ్లకోసారి ఆనవాయితీగా జాతరను నిర్వహిస్తూ ఉంటారు. బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటారు. సాంప్రదాయ నృత్యాలతో జాతర నాడు అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా చేపడుతారు. జాతర సందర్భంగా గ్రామంలో పలు సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జాతరకు వీర్లపాలెం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలిరానున్నారని భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అల్లం గంగరాజు తెలిపారు.



# వర్షం నీరు నిలవకుండా చర్యలు

మందమర్రి మే 23: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని రామన్ కాలనీ కోల్ బెల్ట్ రహదారిపై వర్షం నీరు నిలవకుండా మున్సిపల్ అధికారులు శుక్రవారం చర్యలు చేపట్టారు. పట్టణంలో ఇటీవల కురిసిన వర్షానికి రామన్ కాలనీలోని కోల్ బెల్ట్ రహదారిపై వర్షం నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పరిచింది. వర్షం నీరు నిలవడం మూలంగా పట్టణవాసులు పాత బస్టాండ్ నుండి మార్కెట్ వైపు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కురిసినప్పుడల్లా ఇబ్బందులు తప్పడం లేదని సమస్యను వెంటనే పరిష్కరించాలని పట్టణ ప్రజలు అధికారులను కోరగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు రామన్ కాలనీ లో వర్షం నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది కోల్ బెల్ట్ రహదారి మధ్యలో ఉన్న డివైడర్ కింది భాగంలో గోయి తీసి పైపు లైన్ ద్వారా వర్షం నీరు బయటికి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. రామన్ కాలనీలో వర్షం నీరు నిలవకుండా చర్యలు చేపట్టడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సందీప్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు




## నూతన ఉద్యోగులు కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలి

### -సింగరేణి ఏరియా జీఎం దేవేందర్ -

మందమర్రి మే 23: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వార నూతనంగా ఉద్యోగం పొందిన యువ కార్మికులు కష్టపడి అంకితభావంతో ఎదురు నిర్వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ కోరారు. ఏరియాలోని జీఎం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ ద్వార నూతనంగా ఉద్యోగం పొందిన 11 మంది వారసులకు కారుణ్య నియామక ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏరియా లో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వార 1985 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఇతర ప్రభుత్వ రంగ పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు, సమయాలు భిన్నంగా ఉంటాయన్నారు. నూతన ఉద్యోగులు విధులకు తరచూ గైర్హాజరైతే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని యువ కార్మికులు సక్రమంగా విధులకు హాజరై, కష్టించి పనిచేసి సంస్థ అబివృద్దికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూ సీ జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, అధికారు ల సంఘం అధ్యక్షులు రమేష్, డివైపిఎం సత్య బోస్, ఆఫీస్ సూప రింటెండెంట్ రాయలింగు లు పాల్గొన్నారు.

## కేసీఆర్ పై కక్ష సాధింపు

## చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం తప్పదు

**ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టుగా చరిత్రకెక్కిన కాళేశ్వరం**

**పోడు భూముల రైతులకు న్యాయం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్ దే - డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రపంచంలోనే ఎత్తిపోతల ప్రాజెక్టుగా చరిత్రకెక్కిన కాళేశ్వరం నిర్మాణంపై అవినీతి పేరిట గులాబీ అధిపతి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలు సిగ్గుచేటని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ధాన్యం దిగుబడిలో రాష్ట్రం ఆదర్శంగా నిలువగా, కెసిఆర్ ప్రత్యేక కృషి ఫలితంగా దేశానికి తెలంగాణ రైతు అన్నం పెట్టే స్థితికి చేరుకున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు నివారించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయగా, జీర్ణించుకోలేని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్ కుటుంబంపై కక్షగట్టి కుట్రపూరిత చర్యలు చేపడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేసారు తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు



## ఆర్థిక సహాయంచేసిన నాతి కుటుంబ సభ్యుల

సంస్థాన్ నారాయణపూర్ మే 23 :( వార్త మిర్రర్ )

నారాయణపూర్ మండల కేంద్రంలో జనగాం నాతి సాలయ్య మృతి బాధాకరం అన్నారు( రాజు గౌడ్, బంగారి)నాతిసత్తయ్య నాతి జంగయ్య నాతి కృష్ణ లింగయ్య నాతి వెంకటేష్ నాతిఅశోక్ నాతిబద్రి నాతి చిన్న జంగయ్య నాతిప్రవీణ్ నాతి రాజకుమార్ నాతి సురేష్ నాతి సైదులు నాతి నరేష్ నాది పెద్దరాజు నాతి సాయి నాతి రాజు( బంగారి రాజు) నాతి శివ నాతిపెద్ద శ్రీకాంత్ నాది చిన్న శ్రీకాంత్ నాతి శ్రీధర్ నాతి శ్రీను నాతివిక్రమ్ నాతి బన్నీ నాతి సాత్విక్ నాతి కుటుంబం16500 అందజేశారు

# బీరువా పగులగొట్టి...3 వేల రూపాయలు దోచుకొని

### -సారంగపల్లిలో ఘటన -

మందమర్రి మే 23: వార్త మిర్రర్ ప్రతినిధి



ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడి బీరువా పగలగొట్టి 3000 రూపాయలు చోరీ చేసిన ఘటన మండలంలోని సారంగపెల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. బాధితురాలు బచ్చలి సువర్ణ తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన బాధితురాలు భర్త గతంలోనే అనారోగ్యంతో మృతి చెందగా కూలి పనులు చేస్తూ తన కుమారుడు, తల్లి తో కలిసి నివాసముంటు కుటుంబాన్ని పోశించుకుంటుంది.గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో గురువారం రాత్రి గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వెళ్ళింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దుండగులు ఇంట్లోకి చొరబడి బీరువా పగలగొట్టి బీరువా లోని దుస్తులు చిందర వందర చేసి బీరువాలో దాచిన 3000 రూపాయలు ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం బాధితురాలు తన ఇంటికి వచ్చి చూసే సరికి ఇంట్లోని బీరువా పగుల గొట్టి ఉండటం దుస్తులు చిందర వందరగా ఉండటం, అందులో కూలి పనులు చేసి దాచిన 3000 రూపాయలు నగదు కనిపించక పోవడంతో చోరీ జరిగిందని బాధితురాలు రోదించిన తీరు పలువురిని తీవ్రంగా కలిచి వేసింది. చోరీ సమాచారం తెలుసుకున్న చుట్టు ప్రక్కల వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.వరుస చోరీలతో భయాందోళనలో గ్రామస్థులు....గ్రామంలో గడిచిన పక్షం రోజులుగా చోరీలు జరుగు తుండటంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవు తున్నారు.గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత వారం రోజుల క్రితం చోరీకి విఫలయత్నం చేయగా గ్రామస్థులు గమనించి కేకలు వేయడంతో పారిపోయినట్టు పలువురు గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో ఎప్పుడు లేని విధంగా ఇటీవల కాలంలో దొంగలు చోరీలకు విఫల యత్నం చేస్తుండటం పట్ల గ్రామస్థులు తీవ్ర భయాందోళ నలకు గురవుతున్నారు. అంతే కాకుండా గ్రామం లోని వ్యవసాయ బోరు మోటార్లు దొంగలు ఎత్తుకు పోవడంతో మోటార్లకు రక్షణ లేకుండా పోయిందని, తాజాగా గ్రామంలో తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలు చోటు చేదుకుంటుండంతో గ్రామస్థులు రాత్రి పూట నిద్ర మాని గస్తీ నిర్వహించాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు.ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి గ్రామంలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి నిఘా పెంచి దొంగతనాలను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# న్యాయవాదుల సంరక్షణకై ప్రత్యేక చట్టం అవసరం

**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసి వినతిపత్రం అందజేసిన లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది పొన్నం రవీందర్ యాదవ్**



హైదరాబాద్ 23 మే: తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, బెదిరింపుల నేపథ్యంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలంటూ లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి పొన్నం రవీందర్, జాతీయ అధ్యక్షుడు కృష్ణస్వామి నేతృత్వంలో న్యాయవాదుల బృందం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. న్యాయవాదులు న్యాయవ్యవస్థలో మూలస్తంభాలుగా ఉన్నా వారిపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న దిశగా ఉన్నాయన్నారు. న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తక్షణం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు మధ్యస్థంగా వ్యవహరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరంజాతీయ అధ్యక్షుడు కృష్ణస్వామి మాట్లాడుతూ.. ఇది కేవలం న్యాయవాదుల కోసం మాత్రమే కాదు, న్యాయ వ్యవస్థను మెరుగుపరచడానికి, ప్రజలకు న్యాయం అందే మార్గాన్ని రక్షించడానికీ చేపట్టిన ఉద్యమం" అని వివరించారు. ఈ రిప్రెసెంటేషన్ కార్యక్రమంలో కృష్ణ, శ్రీకాంత్, రాజ్ కుమార్, వివిధ రాష్ట్రాలకు చెందిన న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి



మిర్యాలగూడ, మే 23:- (వార్త మిర్రర్) మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతులు అమలుపరచుటకు ఉపాధ్యాయ శిక్షణలు ఉపయోగపడతాయని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిక్షణ కేంద్రాలను సందర్శించి మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాల పునః ప్రారంభానికి ముందే ప్రతి ఉపాధ్యాయుడు ఐదు రోజులు శిక్షణ పొంది ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ అంశాలను ఉపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకుని సమాధానాలు రాబట్టారు. శిక్షణలో ఉపాధ్యాయులకు అందుతున్న వసతులు భోజనం సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయిలోనే గుణాత్మక విద్యను అమలుపరిచి తల్లిదండ్రుల కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమమునకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మాతృభాష తెలుగులో విద్యార్థులందరూ ధారణంగా చదవడం రాయడం వంటి నైపుణ్యాలు మెరుగుపరచాలని ప్రాథమి స్థాయి పూర్తి అయ్యేనాటికి గణితంలో చతుర్విధ ప్రక్రియలు ప్రతి విద్యార్థికి రావాలని పేర్కొన్నారు. జూన్ 6 నుండి ఉపాధ్యాయులందరూ బడిబాటలో పాల్గొని ఆవాస ప్రాంతంలో ఉన్న బడిఈడు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి నాణ్యమైన విద్యపై భరోసా కల్పించి నమోదు చేయించాలని ఆదేశించారు. వారి వెంట ఆయా మండలాల విద్యాధికారులు లావూరి బాలు, ఎం బాలాజీ నాయక్, ఆర్ వరలక్ష్మి, ఆర్పిలు గులాం అహ్మద్, మక్బూల్ అహ్మద్ పాల్గొన్నారు.

## కాషాయపు కండువా ముసుగులో నరమేధం సృష్టిస్తున్న నరేంద్ర మోడీ అమిత్ షా ఆధ్వర్యంలో కగార్ ఆపరేషన్ ఎవరికోసం?

**రాచకొండ గిరి బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మునుగోడు నియోజకవర్గం నాయకులు**



సంస్థాన్ నారాయణపూర్ మే 23 :( వార్త మిర్రర్)పహాల్గామ్ దాడిలో 20 మంది పైగా మృతి చెందిన అమాయకులను కాల్చి చంపిన టెర్రరిస్టులని పట్టుకోలేని భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ఖగార్ ఆపరేషన్ పేరిట ఈ దేశ స్థానికులైన ఆదివాసీలపై నరమేధం సృష్టిస్తుంది.ఈ దేశంలో పుట్టి ఈ దేశ ప్రజల కోసం ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రజలందరికీ ఈ దేశంలోని ప్రకృతి వనరులు అందరికీ సమానంగా దక్కాలనీ ఈ దేశంలోని జల్ జంగల్ జమీన్ లపై అందరికి సమానమైన వాట దక్కాలనీ ఈ దేశవాసులుగా ఈ భూమి పుత్రులుగా గత కొన్ని దశాబ్దాల నుండి పీడిత ప్రజల తరపున పోరాటం చేస్తున్నారు. ఈదేశ ప్రజలకు ఉన్నత చదువులు చదవాలనీ వాళ్ళు గన్ను పడితే తప్ప పెన్ను మన జేబులోకి రాని పరిస్థితి నెలకొని ఉంది దాని ఈ దేశ పీడిత ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన దేశ పీడిత ప్రజల తరుపున పోరాడే వాళ్ళని చంపి నరమేధం సృష్టించి మేము ఏదో గొప్ప సాధించామని గొప్పలు చెప్పుకుంటున్నది భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం. ఏదో సాధించామని చెప్పుకొనే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పాహల్గామా దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను ఇంతవరకు పట్టుకోవడం సాద్యం కాలేదు గానీ ఈ దేశ వాసులైన,ఈ భూమి పుత్రులైన మావోయిస్టులను చంపుకుంటూ ఏదో సాధించినట్టు,శత్రువు దేశాలపై విజయం సాధించిందినట్టు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం విర్రవీగుతుంది.మావోయిస్టులు ఒకపక్క శాంతి చర్చలకు మేము సిద్ధంగా ఉన్నాము అంటుంటే మేధావి వర్గాలు సానుకూలంగా స్పందిస్తుంటే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అవినీతి ప్రభుత్వం అవేవీ పట్టించుకోకుండా దండకారణ్యంలోని ఖనిజ సంపదను దోచి బడ చోర్ల చేతిలో అప్పజెప్పే ఆలోచన ఈ దేశంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తుంది.అంబానీ ఆధానీలకు వత్తాసు పలికే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి దండకారణ్యంలో అనాదిగా నివసిస్తున్న ప్రజల పరిస్థితుల గురించి, ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి కేంద్ర ప్రభుత్వానికి ఏమి తెలుస్తుంది.నార్త్ రాష్ట్రాలలో లో పుట్టి సౌత్ రాష్ట్రాల గురించి తెలుసుకోవాలంటే కొన్ని జన్మలు కావాలి వాళ్ళకి. మనం పడ్డ బాధలు నార్త్ లో ఎవడు పడడు ఎందుకంటే వానికి బాధ అంటే తెలవదు వాళ్ళు చదువుకోనీ మూరు?లు.రాజ్యాన్ని అడ్డుపెట్టుకొని ఎంతమందిని చంపుతరు.ఇలా మీ టైం నడుస్తుంది చంపుతారు కానీ రేపు వేరే వాళ్ళ టైం వస్తుంది వాళ్లు మిమ్మల్ని అదే పని చేస్తే దాని మనం ప్రజాస్వామ్యం అందామా.ప్రజాస్వామ్యం దేశ పౌరులను చంపడమేనా , ప్రజాస్వామ్యం దేశంలోని ప్రతి ఒక్క మనిషి ప్రాణాలకు విలువ ఉంటుందని చెప్పడమా.చంపబడుతున్న నక్సలైట్లు ఈ భూమి పుత్రులు కాదా,ఈ దేశ పౌరులు కాదా మన ఊర్లో పుట్టలేదా మన ఊర్లో తిరగలేదా ఎంతమందినీ ఇలా చంపుతరు.ప్రతి ఒక ఇంట్లో ఒకడు తిరగబడతారు ఎందుకంటే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చేసే పాలన అసభ్యకరంగా ఉంది. ఉన్నత వర్గాలకే అన్ని దక్కుతున్నాయి లేని వారిని ఆదుకునే నాధుడే లేడు.ప్రజా జీవితంలో ప్రజాస్వామ్యంలో ఏదో రూపంలో సమస్యలు ఉన్నంతకాలం పోరాటాలు చేసే ప్రజలు పుట్టుకొస్తూనే ఉంటారు. ఇకనైనా నరమేధాన్ని ఆపి దేశంలోని శాంతిని కోరే మేధావుల మాట వినిమావోయిస్టులతో చర్చలు జరపాలని దేశంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.దండకారణ్యంలో నిర్వహిస్తున్న ఖగార్ ఆపరేషన్ ను విరమించుకోవాలని ప్రతి సామాన్యుని గుండెల్లో పలుకుతున్న ఆవేదన.ఖగార్ ఆపరేషన్ ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మునుగోడు నియోజకవర్గ నాయకులు

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం త్రివిధ దళాలకు వందనం.

## తిరంగా యాత్రలో బిజెపి నాయకులు డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో భారీ తిరంగా ర్యాలీలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జమ్మూకాశ్మీర్ లోని పెహల్గాంలో జరిగిన పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాష్టీకానికి బదులుగా భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో త్రివిధ దళాల శౌర్య పరాక్రమంతో."ఆపరేషన్ సిందూర్" ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలు, సైనిక, వైమానిక స్థావరాలను, భారీగా దెబ్బతీసి భారత్ ప్రపంచ దేశాలు నివ్వెరపోయే విధంగా పూర్తి ఆధిపత్యాన్ని చాటిన సందర్భంగా.త్రివిధ దళాల గౌరవార్థం, ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక యువత, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో అపర ఏకాదశి ప్రత్యేక కుంకుమ పూజ.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 23



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో ఏనిమిదవ శుక్రవారం తేదీ: 23.05.2025 ఏకాదశి రోజున అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచన ములతో సత్కరించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వడ్లగట్ట స్వాతి, భారతాల గీత, లత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## కల్వకుర్తిలో సైన్యానికి మద్దతుగా తీరంగా యాత్ర

కల్వకుర్తి మే 23 వార్త మిర్రర్ ప్రతినిధి:-పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల్లో కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం నిర్మూలనే లక్ష్యంగా ఉగ్రవాదం పై యుద్ధం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత సైన్యం అసమాన ధైర్య సాహసాతో పాకిస్తాన్ ఉగ్రవాదులను భారత సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా కల్వకుర్తి పట్టణంలో తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తల్లోజు ఆచారి మాట్లాడుతూ దేశ రక్షణ, సమగ్రత కోసం ఒకవైపు ఉగ్రవాదులతో, మరోవైపు పాకిస్తాన్ తో ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తున్న భారత సైనికులకు అండగా నిలబడటం మనందరి బాధ్యతని అని అన్నారు. వారి పోరాటం వల్లే మనం దేశంలో సుఖంగా ఉండగలుగుతున్నామని అన్నారు.అలాగే భారత సైన్యానికి కేంద్ర ప్రభుత్వం ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో ఉగ్రవాదులకు కేంద్రంగా ఉన్న పాకిస్థాన్‌లోని అనేక ప్రాంతాలకు వెళ్లి దాడులు చేయగలుగుతున్నారని, భారత్‌లోని పౌర ప్రాంతాల పై పాక్ చేస్తున్న దాడులను సైన్యం దీటుగా తిప్పికొడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా అన్ని వర్గాల వారు ర్యాలీలో పాల్గొన్నారు.

## కోటి బీసీ సభ్యత్వాల నమోదు దిశగా ముందుకు వెళ్తాం - దాసు సురేశ్ , వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ రాజ్యాధికార సమితి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి..



తెలంగాణాలో బీసీల సమైక్యతను, సంఘటిత శక్తిని పెంపొందించే దిశగా మే 25న ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లో బీసీల కోటి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..బీసీ రాజ్యాధికార సాధన కోసం మొదటి విడతగా పది లక్షల మంది కార్యకర్తల సభ్యత్వ నమోదును జూన్ మాసంలో పూర్తి చేయను న్నామ న్నారు.. గ్రామ, వార్డు, మండల,బస్తీ,పట్టణ ,నియోజకవర్గ, జిల్లాస్థాయి వారీగా సభ్యత్వాల నమోదు కొనసాగునున్నదనీ తదనంతరం పటిష్ట కమిటీల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు ..15 సంవత్సరాలు పైబడిన ప్రతీ బీసీ బిడ్డకు సభ్యత్వ నమోదు అందుబాటులో ఉందనున్నదనీ, ఆన్లైన్లో కూడా సభ్యత్వ నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించనున్నామని దాసు సురేశ్ పేర్కొన్నారు..క్రియాశీలక నాయకులకు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించనున్నామనీ.. బీసీలకు నాయకత్వం చేపట్టాలనే ఆసక్తి కలిగిన యువ నాయకులకు,మహిళలకు అన్ని కమిటీలలో అధిక ప్రాధాన్యత కల్పించనున్నామన్నారు.. ఆదివారం హైద్రాబాద్లో ప్రారంభమవ్వనున్న కోటి సభ్యత్వాల నమోదు కార్యక్రమానికి బీసీ నాయకులు , ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరు కానున్నారనీ, క్షేత్రస్థాయి బీసీ నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యోన్ముఖులుగా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు..



## అకాల వర్షాలకు మొలకెత్తుతున్న ధాన్యం..నిద్ర మత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం

### జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని శ్రీ రాంనగర్ మరియు సింగర్ రావు పెట్ గ్రామాలలో అకాల వర్షాలతో తడిచిన వరి ధాన్యాన్ని రైతులు మరియు నాయకులతో కలిసి పరిశీలించి రైతులకు మద్దతుగా రోడ్డు పై బైఠాయించి నిరసన తెలియజేసిన జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన ధాన్యం తీర చేతికి అందేలోగా అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్దైందనీ, ప్రభుత్వం వెంటనే స్పందించి తడిచిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. రేవంత్ ప్రభుత్వం రైతుని రాజుని చేస్తానని రోడ్డు పాలు చేసిందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేయాలంటూ రోడ్డుపై ఎక్కడికి అక్కడ రైతులు ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని గత బి ఆర్ ఎస్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్, నాయకులు చాంద్ పాషా, రాజేశ్వర్ రెడ్డి, జలపతి రెడ్డి, గంగ రెడ్డి, రాజమౌళి, చంద్రయ్య, శ్రీను, రవి, మల్లారెడ్డి, నరేష్, లక్ష్మణ్, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నేతలను విద్యాసంస్థలు అందించాయి.

### ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మూడ్ శోభన్ నాయక్...




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 23

దేశం గర్వించదగ్గ నేతలను విద్యాసంస్థలే అందించాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మూడ్ శోభన్ అన్నారు. శుక్రవారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చందన హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణ తరగతులు మూడోవ రోజునా మొదటి క్లాస్ భారత జాతీయోద్యమం మూడ్ శోభన్ నాయక్ బోధించారు, రెండో క్లాసును దోపిడీబిదోపిడీ పద్ధతులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి బోధించడం జరిగింది అనంతరం శోభన్ నాయక్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సమరంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారు. జలియన్‌వాలాబాగ్ దురంతం అనంతరం విద్యాసంస్థలు పోరాట స్ఫూర్తితో రగిలాయి. జాతీయోద్యమం సైతం విద్యార్థులను స్వతంత్ర సంగ్రామంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది. క్విట్ ఇండియా ఉద్యమంలో విద్యార్థులు పోషించిన పాత్ర అనిర్వచనీయం. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వంటి ఎందరో పోరాట యోధులను విద్యార్థి లోకం దేశ ప్రజలకు అర్పించింది. స్వాతంత్ర్యానంతరం కూడా విద్యార్థిలోకం ఇటువంటి చైతన్యవంతమైన పాత్రనే పోషించింది. కులవివక్ష, వరకట్నం, మహిళా సమస్యలు, అవినీతి, ఆర్థిక అసమానతలపై గళం విప్పింది. విద్యార్థుల చొరవతో కళాశాలలు, విశ్వవిద్యాలయాలు అర్థవంతమైన చర్చలకు, ప్రజాస్వామ్య ప్రక్రియకు వేదికలుగా మారాయి. జాతి రత్నాలుగా ఖ్యాతి గాంచిన ఎందరో మేధావులను, దేశం గర్వించదగ్గ నేతలను విద్యాసంస్థల్లో విరాజిల్లిన ఈ ప్రజాతంత్ర వాతావరణమే అందించింది. ఇక్కడ సాగిన మేథోమథనం నుండే తొలితరం, మలితరం జాతీయ నాయకుల మస్తిష్కాలు వికసించాయి. అనంతర కాలంలో దేశాభివృద్ధికి తమ వంతు పాత్రను వారు పోషించారు. ప్రజాతంత్ర, సామాజిక ఉద్యమాల్లో విద్యార్థులు గణనీయమైన పాత్ర పోషించారు. 90వ దశకంలో ప్రారంభమైన సరళీకరణ ఆర్థిక విధానాలు, వాటితో పాటే ప్రారంభమైన విద్యారంగ సంస్కరణలు పరిస్థితిని మార్చివేశాయి. మేథోవికాసం కన్నా, బట్టీ పట్టే చదువుకు, ర్యాంకుల సాధనకు విద్యార్థులను పరిమితం చేశాయి. ప్రైవేటు, కార్పొరేట్ విద్య విస్తరణతో తరగతి గదులు ర్యాంకర్లను తయారు చేసే కర్మాగారాలుగా మారాయి. ఖర్చుకు వెనకాడకుండా చదువును కొనిస్తున్నామని తల్లిదండ్రులు మురిసిపోయారుగానీ, తమ పిల్లలను తమ చేతుల మీదగానే కార్పొరేట్ సరుకులుగా మారుస్తున్న విషయాన్ని గుర్తించలేకపోయారు. ఫలితం దేశానికి చోదక శక్తులుగా ఉండాల్సిన యువతరం నీరుగారింది. నవ శక్తులు నిర్వీర్యమయ్యాయి. సొంత లాభం తప్ప మరేమి అవసరం లేదన్న కార్పొరేట్ సంస్కృతి మెదళ్లలోకి ఇంకిపోవడతో సమాజంలో జరిగే అన్యాయాలకు, అక్రమాలకు స్పందించడం తగ్గింది. మరోవైపు మత విద్వేష రాజకీయాలతో చిచ్చు రాజేసే సమిధులుగా ఒక సెక్షన్ విద్యార్థులు తయారవడం ఆందోళనకర స్థాయికి చేరింది. హిందూత్వ, కార్పొరేట్ దోపిడి విధానాల విష సమ్మేళనం దేశాన్ని, దానితో పాటు విద్యా వ్యవస్థను అథోగతికి తెచ్చింది. ఆదర్శాలు, ఉద్యమ స్ఫూర్తి అడుగంటాయి. కళాశాలల్లో మాదకద్రవ్యాల విచ్చలవిడి వాడకం భావి పౌరుల్ని మత్తులో ఉంచుతోంది. విద్యారంగ పరిరక్షణతో పాటు, సమాజ పురోగతికి బాటలు వేసే పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలి,ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు కార్యదర్శి చింతల శివ లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్,కాసుల నరేష్,జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్, నాయకులు వరుణ్,వంశీ, పవన్, కళ్యాణ్,విశాల్,విక్రమ్, శ్రీమాన్,సతీష్,వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు...

# ఏక్ పేడ్ మా కే నామ్" క్రింద మాతృ మూర్తులకు ఘనమైన నివాళి

### మున్సిపల్ కమిషనర్ కె. నరసింహారెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 23

చౌటుప్పల్ మున్సిపాలిటీ- ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటి సంరక్షించే భాధ్యత తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కె. నరసింహారెడ్డి అమృత మిత్రలకు సూచించారు.మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్, భారత ప్రభుత్వం వారు ప్రారంభించిన "ఏక్ పేడ్ మా కే నామ్" క్రింద మాతృ మూర్తులకు ఘనమైన నివాళి అర్పించేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించటం జరిగిందని కమిషనర్ కె. నరసింహారెడ్డి తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వస్తున్నటువంటి మార్పులను తట్టుకునేందుకు, పట్టణాల్లో పెరుగుతున్న వేడిని తగ్గించేందుకు, బ్లూ గ్రీన్ మౌలిక సదుపాయాలను పెంపొందించేందుకు అమృత మిత్ర కార్యక్రమం క్రింద మహిళా సంఘాల సభ్యుల చేత "ఉమెన్ ఫర్ ట్రీస్" కార్యక్రమం ప్రారంభించబడింది.మొదటి దశలో మునిసిపల్ అధికారులు , అమృత మిత్రలు లేదా సంఘ సభ్యులు పట్టణాలలో గుర్తించినటువంటి చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, ఓపెన్ ప్లేసులు, పార్కులు ఎక్కడైతే మొక్కలు నాటుటకు అనువుగా ఉంటుందో ఆ స్థలాన్ని గుర్తించడం జరుగుతుంది. రెండవ దశలో జూన్ 5వ తేదీ నుండి ఆగస్టు 31 తేదీ వరకు గుర్తించబడిన స్థలాలలో అమృత మిత్రుల చేత చెట్లు నాటడం వాటిని సంరక్షించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. అని కమిషనర్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో మునిసిపల్ డీఈ రాములు మేనేజర్ శ్రీధర్ రెడ్డి గారు టీఎంసీ - కవిత, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ - యం.రేణు కుమార్ టి డబ్ల్యూ ఐ సునిల్,కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మోత్కూరు మండల కేంద్రంలో ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు.

వార్తా మిర్రర్ మోత్కూర్ మే 23

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలో రోడ్లు-భవనాలు (%=ఒదీ%) మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరగాయి. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి కేక్ కట్ చేసి చారవాని ద్వారా మంత్రి గారికి శుభాకాంక్షలు తెలియజేసారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రివర్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పైళ్ల సోమిరెడ్డి గారు మాట్లాడుతూ,"రాష్ట్ర రోడ్లు-భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అద్భుతమైన నాయకత్వాన్ని అందిస్తున్నారు. ఆయనకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధత, అభివృద్ధిపట్ల కలిగిన దృఢ నిశ్చయం రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తోంది. ఇటువంటి నేతలు ప్రభుత్వంలో ఉండటం శుభ పరిణామం" అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రు గౌడ్, మార్కెట్ వైస్ ఛైర్మన్ లింగాల నర్సిరెడ్డి,మాజీ సర్పంచులు తండా సత్తయ్య, గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు 1)జినుకల కనకయ్య, 2)బుషిపాక రమేష్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పమునుగుళ్ల రవి మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ముద్దం జయ శ్రీ, మహిళా కాంగ్రెస్ టౌన్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, ప్రధాన



కార్యదర్శి కూర్మిళ్ల ప్రమీల, సహాయ కార్యదర్శి,చింత సోమనర్సమ్మ, కారుపోతుల వెంకన్న గౌడ్, ఎం డి ఆయాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండి సమీరుద్దీన్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి,తీగల నర్సింహ రెడ్డి,మెంట నగేష్, ఎస్ సి సెల్ అధ్యక్షుడు మెంట సురేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,గడ్డం లక్ష్మయ్య,కస్తూరి వీరస్వామి,అర్ధ ప్రతాప్ రెడ్డి,జిట్టా నరేష్,బద్దం నగార్జున్ రెడ్డి,పట్టురి అంజయ్య,పొలినేని స్వామిరాయుడు,జాంగా నాగయ్య,సూదగాని పాండు,కోమటి జనార్దన్,కూరేళ్ల నర్సింహ,పంతుల మహేష్,తీగల వినోద్, ఎం డి. జానీ, ఎం డి కలిల్,అన్నెపు నర్సింహ,అన్నెపు సతీష్,అలకుంట్ల శ్రీను, వంగరి రాములు, కూర్మిళ్ల రాములు,తొంట నరేందర్,దేగయ్య,అబ్బాస్,మునిర్,నరేష్, పాల్గొన్నారు.




## ఆపరేషన్ సింధూర్ విజయం త్రివిధ దళాలకు వందనం తెలియజేసిన..భారతీయ జనతా పార్టీ నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి. మే 23

పాకిస్తాన్ ఉగ్రవాదంపై భారత సైన్యం విజయం సాధించింది. మన సైనికుల ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసాలకు జేజేలు పలుకుదాం త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా మన దేశ ఐక్యతకు చిన్నంగా త్రిరంగా యాత్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి తంగడపల్లి రోడ్డు మీదిగా వలిగొండ రోడ్డు వరకు ఘనంగా త్రిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేష్ యాదవ్ గుజ్జుల సురేందర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి కట్ట కృష్ణ,రమణ గోని దీపిక,మునగాల తిరుపతిరెడ్డి, రీక్కల సుధాకర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, ఉడుగు వెంకటేశం గౌడ్, కడారి ఐలయ్య, తడక సురేఖ, గోశిక నీరజ,ఆలే చిరంజీవి, శాగ చంద్రశేఖర్ రెడ్డి, దిండు భాస్కర్ పబ్బు వంశీ ,నూనె మాధవి, పబ్బతి శేఖర్ , తోకల సాయికుమార్, ఒరగంటి భాను ప్రకాష్, బుడ్డా సురేష్,యాస అశోక్ రెడ్డి బర్మా నాగమణి, తదితరులు పాల్గొన్నారు..



## అక్రమ మదర్సాను వెంటనే తొలగించాలి %-% బీజేపీ

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 23

బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహించబడుతున్న మదర్సా వల్ల స్థానిక హిందూ సమాజానికి ఎదురవుతున్న ఇబ్బందులపై బీజేపీ నాయకులు స్పందించారు.స్థానిక హిందువుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని ఈ అంశంపై బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేయబడ్డాయి. బాలాపూర్ మండల ఎమ్మార్వో, బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్, బాలాపూర్ పోలీస్ స్టేషన్ సీఐలకు వినతిపత్రాల ద్వారా అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.బీజేపీ నేతలు హెచ్చరిస్తూ, అధికారుల స్పందన లేకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుంటి భాస్కర్ అగ్రిసెట్టి సైదులు మంగపతి నాయక్ కొంతం మురళీధర్ రెడ్డి తీగల సురేందర్ రెడ్డి క్యార గారి అరవింద్ ప్రవీణ్ గౌడ్ శశిధర్ రెడ్డి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు